# కర్నూలు | నంద్యాల

# వార్త

25 నవంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అండ : మంత్రి ఎన్ఎండి ఫరూక్

**: "రైతన్నా మీకోసం" పంచ సూత్రాలపై ఇంటింటికి తిరిగి రైతులకు అవగాహన కల్పించిన మంత్రి ఫరూక్**

**నంద్యాలనవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల మండలం, పోలూరు గ్రామంలో సోమవారం రోజున వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "రైతన్నా మీకోసం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి రైతన్నామీకోసం పాంప్లెట్‌లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అండగా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి, వాటి ప్రయోజనాల



గురించి ఆయన రైతులను అడిగి తెలుసుకుంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని . చంద్రన్న నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు. రైతన్నామీకోసం కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, పైరెడ్డి జోజీరెడ్డి, జయచంద్రరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, అర్ఫాత్ బాషా, మోదీన్, మదర్ సా, వడ్ల అర్షద్ బాషా, చంద్ బాషా, పెద్ద గుండాలు, భూపాల్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇతర అనుబంధ శాఖల సిబ్బంది, స్థానిక నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జీడీపీని చేరిన..
## హంద్రీ నీవా (హెచ్ఎన్ఎస్) నీరు

**- 150 క్యూసెక్కుల నీరు చేరిక**

**గోనెగండ్ల, నవంబరు, 24, ప్రభాతవార్త :**
గాజులదిన్నె ప్రాజెక్టుకు హంద్రీనీవా (హెచ్ఎన్ఎస్, శ్రీశైలం బ్యాక్ వాటర్) సోమవారం ఉదయం చేరాయి. హంద్రీ నీవాలో గత నాలుగు రోజుల క్రితం 200 క్యూసెక్కుల నీరు జీడీపీలోకి విడుదల అయితే సోమవారం జీడీపీకి 150 క్యూసెక్కులు చేరినట్లు జీడీపీ అధికారులు తెలిపారు. విడుదల అయిన నీరు వాగులు వంకలు ద్వార వృదాగా పోగా జీడీపీలోకి చేరేలోపు 150 క్యూసెక్కులు చేరనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌కు గాను గత మూడు రోజుల క్రితం జీడీపీ నీటి విడుదల చేశారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు కింద దాదాపు 13వేల ఎకరాలు సాగు అవుతున్నట్లు తెలుస్తుంది. పంటలు చేతికి అందే వరకు సాగు నీరు విడుదల చేయాల్సి వస్తుంది. అంటే వచ్చే ఏడాది. మర్చి నెల చివరి వరకు సాగునీరు అందించాల్సి ఉంటుంది.



# ఏ,బీ,సీ క్యాంపుల్లోనే.. హైకోర్టు బెంచ్..!

- వెనుకబడ్డ కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధికి కృషి
- నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరుస్తాం
- పరిశ్రమలు , వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



**కర్నూలు , నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :**
కర్నూలు ఏ బీ సీ క్యాంపుల్లోనే హైకోర్టు బెంచ్ వస్తుందని , వెనుకబడ్డ కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నామని , కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరుస్తామని బుధవార్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం బుధవార పేట దగ్గర మెడికల్ కాలేజ్ నుండి షాషా మసీదు వరకు రూపాయలు 34.68 లక్షలు ఖర్చు తో బిటి రోడ్డు వేయుట , సి సి డ్రయిన్స్ నిర్మించుట , పైపులైను మరమ్మత్తులు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ చేసి పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... ఈ ప్రదేశంలో గత రెండు దశాబ్దాల నుండి రోడ్డు ఇరుకుగా ఉండి పలు ప్రమాదాలు జరిగి పలువురు మరణించడం జరిగిందని దానిని దృష్టిలో పెట్టుకుని మసీదు కమిటీ వారితో చర్చలు జరిపి అవసరం మేరకు నిర్మాణాలను తొలగించడం జరిగిందని దీనివలన ఇప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం ఉండదని తెలియజేశారు. కర్నూలు నగరంలోని ఏ , బి , సి క్యాంపు ల లోనే హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేస్తామని, ఈ విషయంపై రాష్ట్ర గవర్నర్ గౌ " అబ్దుల్ నజీర్ , రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ " నారా చంద్రబాబు నాయుడు వారి సూచనలు మేరకు ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు. కర్నూలు ఓల్డ్ టౌన్ లో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు కూడా అందరి ఆమోదంతో చేస్తామని , అలాగే కళ్యాణ్ జ్యువెలర్స్ నుండి బుధవారం పేటకు హంద్రీ నదిపై వంతెన కూడా నిర్మించే ఆలోచనలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ మధ్య కర్నూలు లో చేపట్టిన జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగాలు వచ్చాయని వచ్చే నెల 8 న కూడా జాబ్ మేళా నిర్వహిస్తామని అందులో కూడా యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. ఈమధ్య జరిగిన వైజాగ్ పారిశ్రామిక సదస్సులో 13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని తెలియజేశారు. కర్నూలు జిల్లా కు 23 వేల కోట్ల రూపాయల సెమీ కండక్టర్ పరిశ్రమ రానున్నదని ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు వీటన్నిటి వల్ల రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని రాష్ట్రము అభివృద్ధి దిశగా పయనిస్తుందని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు మాట్లాడుతూ...మెడికల్ కాలేజ్ దగ్గర రోడ్డు విస్తరణ విజయవంతం కావడం మంచి శుభ పరిణామం అని , కొంతమంది ఈ విషయాన్ని రాజకీయం చేయాలని చూశారని కానీ మంత్రి , అధికారులు చాకచక్యంగా సమస్యను పరిష్కరించారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు , కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్ , మున్సిపల్ ఇంజనీర్ శేష సాయి, స్థానిక నాయకులు మన్సూర్ , అబ్బాస్ , రామాంజనేయులు , స్వామి రెడ్డి , పరమేశ్వర యాదవ్ , మస్జిద్ కమిటీ సభ్యులు , ముత్తవల్లీలు పాల్గొన్నారు.



## ఇల్లు లేని వారికి..
## పీఎంఏవై ద్వారా ఇల్లులు

**: అర్హులందరూ నవంబర్ 30లోపు నమోదు పూర్తి చేయాలి**

**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :**
పీఎంఏవై2 గ్రామీణ్ పథకం కింద అర్హత కలిగి, ఇల్లు లేని వారు నవంబర్ 30వ తేదీలోపు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటి స్థలం లేని వారు సంబంధిత సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం కింద ఇల్లు మంజూరు అయ్యే వారికి ప్రభుత్వం రూ.1.80 లక్షల ఆర్థికసహాయం అందజేస్తుందని వివరించారు. నిర్దిష్టమైన గడువు అయిన నవంబర్ 30 తర్వాత నమోదు అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, అర్హత కలిగినవారు త్వరితగతిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇక ఆయా మండలాల ఎంపీడీవోలు మరియు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు అర్హుల వివరాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.



## శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు24, ప్రభాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గొన్నారు.

# తప్పని సరిగా.. హెల్మెట్ ధరించాలి

**: హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమం**
**: జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**: జరిమానాల ముందు అవగాహన, తర్వాత కౌన్సిలింగ్**



**కర్నూలు, నవంబర్ 25, ప్రభాతవార్త :**
రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సోమవారం కర్నూలు నగరంలో హెల్మెట్, ఆటోలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెల్మెట్ ధరించి జిల్లా ఎస్పీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్, కలెక్టరేట్ మీదుగా సి.క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎస్పీ విక్రాంత్ పాటిల్, రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోవడానికి హెల్మెట్ వాడకం లేకపోవడమే కారణమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో బాధిత కుటుంబ సభ్యుల అనుభవాలను రికార్డు చేసి వీడియోల



రూపంలో ప్రజలకు చూపుతూ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి తనిఖీలను మరింత కఠినతరం చేస్తామని చెప్పారు. అవగాహన ర్యాలీలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీ బాబు ప్రసాద్, పలువురు సిఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ సిబ్బంది, యువకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## 22శాతం పనితీరుతో ఉన్న.. గుండెకు బైపాస్..!

**: శస్త్రచికిత్స విజయవంతం**

**"కర్నూలు, హాస్పటల్ నవంబర్ 24: ప్రభాతవార్త**
కేవలం 22 శాతం మాత్రమే పనిచేస్తున్న గుండెతో, గుండె మార్పిడి తప్ప మార్గమని భావించిన చెన్నకేశవులు (46) కు వైద్యులు క్లిష్టమైన బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. మూడు ప్రధాన రక్తనాళాలు 90-100 వరకు బ్లాక్ కావడం తో రోగి నడవలేని స్థితికి చేరాడు. ఎంఆర్ఐ లో గుండెలోని 17 భాగాల్లో 6 చనిపోయి, 6 నిద్రావస్థలో ఉన్నట్లు తెలిసింది. శస్త్రచికిత్సలో మూడవ బ్లాక్ వద్ద గుండె స్పందించకపోవడంతో హార్ట్-లంగ్ మెషిన్ సాయంతో గ్రాఫ్ట్‌ను పూర్తి చేశారు. గుండె బలం కోసం ఐఏబీపీ పరికరాన్ని అమర్చారు. తర్వాతి రోజే వెంటిలేటర్ నుండి తొలగించిన రోగి, ఏడో రోజుకే పూర్తిగా కోలుకుని, ఇప్పుడు ఆయాసం లేకుండా నడుస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విజయంతో గుండె మార్పిడి అవసరమైన ఇతర పేద రోగులకు కూడా ఆశ కలిగిందని పేర్కొన్నారు.



## టీడీపీ కుటుంబాలు..
## వైఎస్సార్సీపీలో చేరిక

**- వైఎస్సార్సీపీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరాం**
**- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఆలూరు ఎమ్మెల్యే**

**హాలహర్వి, నవంబరు24, ప్రభాతవార్త;**
మండలంలోని చింతకుంట గ్రామంలో సోమవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సమక్షంలో టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీలో చేరారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు ఆకర్షితులై చింతకుంట గ్రామంలో 30 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసుగు చెందారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రబుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి అమాయకులపై అక్రమ కేసులు బనాయించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాడని ఆరోపించారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్సీపీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పరశురాం, దిబ్బలింగ, వీరేషప్ప, యల్లప్ప, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి.. కృషి చేస్తా

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేరుస్తా : మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి**

**మంత్రాలయం, నవంబరు24, ప్రభాతవార్త;**
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేరుస్తానని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు సోమవారం మంత్రాలయం భవిష్యత్‌ని నిర్మిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కోసం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రయోజనాలను స్పష్టంగా వివరించారు. రైతు కుటుంబాలతో ఇంటి ముంగిట కూర్చొని వారి సమస్యలను విని, ప్రభుత్వం మీ కోసం పని చేస్తుందని, మీ వెంట నిలబడి ఉంటామని హామీ ఇచ్చారు. సేవే ధ్యేయం... ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో టీడీపీ ఇన్‌చార్జి పర్యటించడం పట్ల ప్రజలు ఆహ్వానిస్తూ ఇంటికే వచ్చి మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్, ఉద్యానశాఖ అధికారిణి అపర్ణ, పశు వైద్యాధికారి సంతోష్, తహసీల్దార్ రమాదేవి, డిప్యూటీ ఎంపీడీఓ రామాంజి నేయులు, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఎన్.రాజారెడ్డి, జిల్లా



అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్స్ మాలపల్లి లక్ష్మన్న, చాపల నాగేష్, పోలిశివ, వీరేష్, బండ్రాళ్ల నరసింహా, ఉసేని, నరసింహా, తిమ్మప్ప, హను మంతు, వెంకటేష్, శ్రీనివాసులు, వెంకటరాముడు, జనసేన యేసేబు, బీజేపీ శ్రీకృష్ణ, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను సీరియస్‌గా తీసుకోవాలి

**రెవెన్యూ, మున్సిపల్, త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :**
పిజిఆర్ఎస్ అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, వాటిని నాణ్యతతో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతులు స్వీకరించిన సందర్భంలో ఆమె ఈ సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజు అధికారులు పిజిఆర్ఎస్‌లో లాగిన్ అయి పెండింగ్



అర్జీలు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ అర్జీలకు సంబంధించి నోటీసులు ఇవ్వడానికి సమయం అవసరం కావడంతో, వచ్చిన వెంటనే అర్జీలను పరిశీలించాలని సూచించారు. ఇంప్రాపర్ రెడ్రెస్సల్, తప్పు ఎండార్స్మెంట్‌లు, అలాగే రీ ఓపెన్ కేసులకు సంబంధించి ఆయా శాఖల కింది స్థాయి అధికారులకు మెమోలు జారీ చేసి, వాటిని అధికారిక గ్రూపుల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా, ప్రతి 10 రోజులకు ఒకసారి శాఖల హెచ్‌ఓడీలు తమ సిబ్బందితో కలిసి పిజిఆర్ఎస్‌పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, వాటి నివేదికలను గ్రూప్‌లో పోస్ట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రోడ్లు, పారిశుధ్యం, త్రాగునీరు, మున్సిపల్ సమస్యలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మల్లన్న భక్తులు సైబర్ కేటుగాళ్ల..
## మాయలో పడోద్దు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు24, ప్రబాతవార్త :**
శ్రీశైలం మల్లన్న భక్తులు సైబర్ కేటుగాళ్ల మాయలో పడి మోసపోవద్దని శ్రీశైలం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, శ్రీశైలదేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావులు భక్తులకు పిలుపునిచ్చారు. శ్రీశైలంకు వచ్చే భక్తులు ఎవరైన వసతి, ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికేట్లను ముందుస్తుగా పొందాలంటే రాష్ట్ర దేవదాయశాఖ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చెయించుకోవాలని తెలిపారు. దేవదాయశాఖ అదికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపి టెంపుల్స్.ఏపి.గోవి.ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. శ్రీశైలదేవస్థానం.ఒఆర్‌జిలను మాత్రమే సంప్రదించాలని చెప్పారు. ఎవరైన ఫోన్‌ఫే, గూగూల్‌ఫే ద్వారా నగదును తమ ఖాతాలో చెల్లించమని అడిగినప్పుడు దానిని సైబర్ మోసంగా గురి_ంచాని కొరారు. దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నెంబర్లు 8333901351 /52/53 లను సంప్రదించాలని అన్నారు.



వార్త



# ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను త్వరితగతిన పరిష్కరించండి..!

– డ్రోన్ వినియోగ వివరాలను ప్రతిరోజు నమోదు చేయండి – జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశంలో ప్రజా ప్రతినిధులు లెవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబరు 7న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నందికోట్కూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో మద్యం దుకాణం విద్యార్థుల్లో చెడు అలవాట్లకు దారితీసుందని వచ్చిన ఫిర్యాదుపై దాన్ని తొలగించే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను అదేశించారు. ఇదే మండలంలోని నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 340సి రహదారి కారణంగా బ్రహ్మణకోట్కూరు రైతులు సాగుభూములకు వెల్లలేకపోతున్నందున సమస్యను పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను అదేశించారు. హంద్రి–నీవా కెనాల్ పనుల్లో పొలాల్లో పడిన ఇసుకను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల, గ్రామస్థాయిలో జరిగే సమావేశాలకు జడ్పీటిసి, ఎంపీటీసీలను అహ్వానించడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ప్రోటోకాల్ ప్రకారం తప్పనిసరిగా ఆహ్వానం పంపాలని డిప్యూటి సీఈవోకు అదేశాలు జారీచేశారు. కొత్తపల్లి మండలంలో రీ సర్వే పనులకు తహశీలార్ హాజరుకాకపోవడం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బన్నూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం పనులు త్వరగా పూర్తిచేయాలని పంచాయితీ రాజ్ ఈఈ, వ్యవసాయ అధికారులు సూచించారు. అలాగే ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టంట్‌లు పనుల కేటాయింపులో లోపాలు రాకండా చూడలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేయాల్సిన 7 నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్‌లలో పాణ్యం, ఆత్మకూరు, ఆళ్లగడ్డ యూనిట్‌లు ఇంకా ప్రారంభం కాలేదని వీటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ అదేశించారు. ప్రభుత్వం వివిధ శాఖలకు అందజేసిన డ్రోన్‌ల వినియోగాన్ని ప్రతిరోజు డ్రోన్ మార్ట్‌లో నమోదుచేయాలని ఎన్నిగంటలు ఫ్లైచేశారో, ఏ పనులకు వినియోగించారో శాఖపరమైన ఈమెయిల్ ఐడిలతో కలెక్టరేట్ పంపాలని సూచించారు.

## దస్తగిరి బాషాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం



**ఆళ్లగడ్డ, నవంబరు 24, ప్రభాతవార్తః** రుద్రవరం మండలం నక్కల గ్రామానికి చెందిన లైన్‌మెన్ శివ మండల విద్యుత్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల నాయకులు చంద్రశేఖర్, ఉశేన్ బాషాలతో కలిసి ఆళ్లగడ్డ డివిజన్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం బీరువాల బాషా డీఈఈతో చరవాణిలో మాట్లాడారు. రుద్రవరం మండలం నక్కల దిన్నె గ్రామంలో మైనార్టీ సోదరుడు దస్తగిరి బాషపై గ్రామంలో కొంతమంది పెత్తందారులు దౌర్జన్యకులు తెగబడుతున్నారని వారికి వంతపాడుతున్న స్థానిక విద్యుత్ ఉద్యోగులు దస్తగిరి బాషపై అక్రమంగా విద్యుత్ సౌర్యం చేశాడంటూ అబండాలు మోపుతున్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను తొలగించడం వల్ల ఆ కుటుంబం గత మూడు రోజుల నుండి చీకట్లో మగ్గిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. నిజంగా దస్తగిరి బాష విద్యుత్ సౌర్యానికి పాల్పడితే అందుకు సంబంధించిన కేసుల్లో, కోర్టుల్లో హాజరు పరచాలని కానీ ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని తెలిపారు. విద్యుత్ సరఫరాలను తొలగించడంతో ఇబ్బందుల పాలవుతున్న ఆ కుటుంబానికి తక్షణమే విద్యుత్ సరఫరాను పునఃరుద్దరించాలని ఆయన కోరారు. అందుకు స్పందించిన డిఈఈ సుబ్రమణ్యం సానుకూలంగా స్పందించి విద్యుత్ సరఫరాను అందిస్తామని తెలిపారు.

## హెచ్ఐవి మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొంధించండి

– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల హాస్పటల్, నవంబరు 24,ప్రభాతవార్త:** ప్రజల్లో హెచ్.ఐ.వి.మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొంధితేనే జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడం సాధ్యమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా వవైద్య, ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగగంఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కారించుకొని ఎయిడ్స్ చట్టం–2017 మరియు తల్లి బిడ్డ రక్షణపై అవగాహన కల్పించే గోడ పత్రికను కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతు జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేయాలన్నారు. ఈ చట్టం గురిచి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని సంభంధిత శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. గోడ పత్రికలను జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణి చేయాలని తెలిపారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ భాధితులపై వివక్ష లేకుండా సమాజంలో సానుకూల దృక్పథం పెంపొంధించడం, తల్లిలో నుండే శిశువుకు హెచ్ఐవి సంక్రమణను నివారించేందుకు ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడ ఈ ప్రచార పత్రిక ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు.

## పక్కా గృహాల కోసం 30లోగా దరఖాస్తులు చేసుకోవాలి



**తుగ్గలి, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ప్రభుత్వం మంజూరు చేసే పక్కా గృహాల కోసం ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలని ఎంపిడివో విశ్వమోహన్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు గ్రామంలో సొంత ఇల్లు లేని వారు 30వ తేదీలోగా సంభంధిత సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా సొంత ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2029 సంవత్సరం వరకు ఇదే లిస్టు మంజూరు చేయబడుతుందన్నారు.ఇప్పుడు దరఖాస్తు చేసుకోని పక్షంలో 30 గడువు తరువాత దరఖాస్తులు తీసుకొనబడవని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఒక ఇంటి నార్మానానికి రూ.1.80లక్షలుగా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కావున ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా సొంత ఇల్లు నిర్మించుకొని ఇప్పటి వరకు వ్యక్తిగత మరుగుదొడ్డి లేని కుటుంబాల వారు సంభంధిత డాక్యుమెంట్లు జతచేసి సచివాలయంలో పంచాయితీ డెవలప్మెంట్ అధికారికి అందజేసినచో వ్యక్తిగత మరుగుదొడ్డి కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు,ఖాళీ స్థలమునకు జియో టాగింగ్ చేసి నిర్మించేటప్పుడు జియో ట్యాగింగ్ చేయబడనని ఆయన తెలిపారు. అప్పుడే బిల్లు మంజూరు అవుతుందని దీనిని గమనించి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణమునకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడివో తెలిపారు.

## మేజర్ గ్రామపంచాయితీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి



**ఆలూరు,నవంబరు 24,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు మేజర్ గ్రామపంచాయితీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హానుమంతు, కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మద్దిలేటిస్వామికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు గత సంవత్సర కాలం నుండి మేజర్ గ్రామపంచాయితీకి కార్యదర్శి లేక పోవడంతో నీటి సమస్య, డ్రైనేజీ, వీధిలైట్లు లేవని అయినా ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. అనేక కాలనీలలో పది రోజులైన మంచి నీళ్ళువదలడం లేదని, ఓహెచ్ఆర్ ట్యాంకులను సరిగా శుభ్రం చేయడంలేదని, డ్రైనేజీలు మురికి నీరు చేరి కంపు కొడుతున్నాయని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ఆయన దృష్టికి సమస్యలు తీసుకువెళితే నేను ఇన్‌చార్జ్ సెక్రటరిని పంచాయితీలో డబ్బులు లేవు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని వారు తెలిపారు. కావున వెంటనే రెగ్యులర్ కార్యదర్శిని నియమించి గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు. నాయకులు విటల్, రమేష్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం



**వెలుగోడు,నవంబరు 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వెలుగోడు మండల టిడిపి అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం అన్నారు. సోమవారం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్‌రెడ్డి ఆదేశాలతో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్దిపొందిన అన్నదాతల వద్దకు వెళ్ళిమంజూరు పత్రాలు అంధించారు. ఇంకా ఎవరైన అర్హులుగా ఉండి అన్నదాత సుఖీభవ పథకంలో పెండింగ్‌లో ఉంటే వారు ఏవిధంగా లబ్ది పొందాలో వివరించారు. తహసిల్దార్ శ్రీనువాసులగౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారిని సునీత, సింగల్ విండో ప్రసిడెంట్ ముండ్ల శివశంకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోమిన్ అబ్దుల్ రసూల్, రఫి, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన ఆలోచనలతో యువత ముందుకు సాగాలి



**పత్తికొండ,నవంబరు 24,ప్రభాతవార్త:** ఉన్నతమైన ఆలోచనలతో యువతి యువకులు జీవితంలో ముందుకు సాగాలని ప్రభుత్వ వైద్యాధికారి కల్పన అన్నారు. సోమవారం పత్తికొండ పట్టణానికి చెందిన మాచానిమౌనిక, శివకుమార్ దంపతుల కుమార్తె మాచాని మౌనిక జన్మదిన సంధర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి మరియు ఆదోనిరహదారిలోని శ్రీరామ హాస్పటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా డాక్టర్.మాట్లాడుతు పిల్లలకు సమాజంలో జరుగుతున్న లోటుపాట్లు తల్లిదండ్రులు వివరించాలని, పుట్టిన రోజు ఇతర కార్యక్రమాలలో డబ్బులు వృధా చేయకుండా ఇలాంటి సామాజిక సేవలకు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హాస్పటల్ అధినేత నీలకంఠ, వైద్యయ సిబ్బంది దేవయ్య,జెండామను కాశీం, కృష్ణ, శశకుంత పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా ప్రభుత్వం



**కొత్తపల్లె, నవంబరు 24, ప్రభాతవార్తః** ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటుందని తహాశీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం అన్నారు. వారు సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో రైతన్నకు మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లిలో నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వరయాదవ్ ఆద్వర్యంలో రైతు సేవా సిబ్బంది ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పథకాల గురించి రైతులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గుచూపాలని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటిని వినియోగించు సామార్థ్యం పెరుగుతుందన్నారు. రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా నూతన లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేయాలన్నారు. పంటల సాగులో ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈకార్యక్రమంలో సెరికల్చర్ అధికారి నాగశ్రీ, శ్రీనివాసులు, రైతు సేవా సిబ్బంది జావీద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఈమనిషిని గుర్తిస్తే పోలీసులకు తెలపండి



**కొలిమిగుండ్ల, నవంబరు 24,ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలయానికి ఎదురుగా ఉన్న కొండపై కాళ భైరవస్వామి దేవాలయంలో ఉన్న గంటను తీసుకెళ్లిన ఈ వ్యక్తిని ఏవరైనా గుర్తిస్తే స్థానిక పోలీసులకు తెలపాలని పోలీసులు, మండల ప్రజలు కోరారు. సమాచారం తెలిపిన వ్యక్తి పేరు గానీ, వారి గురించి కానీ పోలీసులు గోప్యంగా ఉంచుతారని కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ పోలీసులు తెలిపారు.

## 1వ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు,నవంబరు 24,ప్రభాతవార్త:** పట్టణంలోని 1వ అంగన్వాడీ కేంద్రాన్ని నియోజకవర్గం సోమవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అకస్మిక తనిఖీ చేశారు. ఆయన పిల్లలకు సంభంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. 0–6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంత మంది ఉన్నారు.వారి అటెండెన్స్ వివరాలను చెక్ చేశారు. రోజు వారి ఇచ్చే ఆహార మోనును, వయస్సుకు తగ్గట్టు పొడువు బరువు ఉన్నారా వారికి సక్రమంగా పౌష్టికాహారం ఇస్తున్నా అని ఎమ్మెల్యే ఆరా తీసారు. సెంటర్లో బాలింతలు, గర్భిణీలు వివరాలు వారికి ఇచ్చే ప్రోటీన్స్ గురించి అంగన్వాడీ కార్యకర్తను ప్రశ్నించారు. కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూచుకోవాలని ఆయన తెలిపారు.

**పశువైద్య ఉప కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే:–** పట్టణంలోని పశువైద్య ఉప కేంద్రాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు, మందుల నిల్వల రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించి నిత్యం అందుబాటులో ఉండి పశువులకు నాణ్యమైన వైద్యం అంధించి రైతులకు సహకరించాలని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో రైతన్న మీ కోసం



**రుద్రవరం, నవంబరు 24, ప్రభాతవార్తః** మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో రైతన్న మీ కోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సి విజయశేఖర్, మండల తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరికి రైతన్న మీ కోసం అనే కార్యక్రమానికి సా వ్గతం తెలుపుతూ రైతులందరు తమ అధార్ నంబర్లతో రైతన్న మీకోసం అనే పోర్టల్‌లో నమోదుచేసుకుంటే రైతులకు రావాల్సిన వ్యవసాయ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు వాతావరణ విశేషాలు, మార్కెట్‌సదుపాయాలు రైతులకు వారి మొబైల్ ఫోన్ ద్వారా సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి రైతు నీటి భద్రత, డిమాండ్ అధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, పాడి రైతులకు పెట్టుబడులు మరియు పరిశ్రమల, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రైతులు అవగాహన కలిగి అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. టిడిపి నాయకులు అల్లరి చంద్రశేఖర్ యాదవ్, విస్తరణ అధికారులు రాజు, ఫహిమా తబస్సుం, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వాసవీ, గ్లోరి, వీఆర్వో సంజీవరెడ్డి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మీకోసం రైతన్న ప్రొగ్రామ్‌లో పాల్గొన్న అధికారులను నిలదీసిన రైతులు రైతు సంఘం నాయకులు

– పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర అమలు, రబీ సాగునీటికి విడుదలపై స్పష్టత ఇవ్వాలని రైతుల పట్టు – ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు హామి ఇచ్చిన అధికారులు



**రుద్రవరం, నవంబరు 24, ప్రభాతవార్తః** మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో సోమవారం వ్యవసాయ అధికారులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామ చంద్రుడు, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం గొప్పలుచెప్పుకోవడం కోసం మీకోసం రైతన్న కార్యక్రమం నిర్వహించిందన్నారు. గ్రామంలో మీ కోసం రైతన్న కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. రైతు సంఘం నాయకులు, రైతులు అధికారులను నిలదీశారు. వారు మాట్లాడుతూ పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధరలను రబీ సీజన సాగునీటి విడుదలపై స్పష్టత ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశామన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడించి రైతులకు ఉన్నతాధికారులతో హామి ఇప్పించామన్నారు. రైతు సంఘం నాయకులతో పాటు యడవల్లి బాల లింగమయ్య, నరసింహులు, బాష, ఇమాం వుశేన్, గుల్లు, సుబ్బరాయుడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాల ఉత్పాదకదారుల పరస్పర సహాయ సహకార సంఘం ఎన్నికకు రెండు నామినేషన్లు

**రుద్రవరం, నవంబరు 24, ప్రభాతవార్తః** మండల పరిధిలోని మాచినేనిపల్లె గ్రామంలోని పాల ఉత్పాదకదారుల పరస్పర సహాయ సహకార సంఘానికి నిర్వహించే ఎన్నికకు రెండు నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. సోమవారం నిర్వహించిన నామినేషన్ల ప్రక్రియను పాలకవర్గ సభ్యుల ఎన్నికకు ఎస్వి జగన్ మోహన్‌రెడ్డి, ఎం ఎల్లయ్యలు రెండు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. గడువు ముగిసే సమయానికి వీరి స్థానాలకు పోటీగా నామినేషన్లు రాకపోవడంతో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు పటిష్టబందోబస్తు నిర్వహించారు.

## కించపరిచేలా పాటలు పాడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి..!



**కర్నూలు విద్య, నవంబరు 24, ప్రభాతవార్తః** బ్రహ్మణులను కించపరుస్తు వ్యంగ్యంగా వారి ఆచార వ్యవహారాల గురించి పాటగా పాడుతూ, ఇతర సామాజిక వర్గాల వారిని బ్రహ్మణులపైకి ఉసిగొల్పే ప్రయత్నం చేస్తు "అంగీ ఎందుకు వేసుకోవు ఓ బాపనయ్య" అంటూ బ్రహ్మణ సమాజాన్ని అర్చక పురోహితులను కంచపరిచేలాగ పాటపాడిన పల్లెవోలు రమణ మరియు సిడి నరసయ్య భారతీయ నాస్తిక సమాజంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యూట్యూబ్ చానల్ నుంచి ఆ పాటను తీసివేయాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎన్డీయే కూటమి నాయకులు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, విశ్వ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టీడీపీ నాయకులు ఎన్.వి.రామకృష్ణ, మాదన్న, బిజెపి నాయకులు రాంమోహన్‌రెడ్డి, జనసేన వార్డు ఇంచారీ షబ్బీర్, బ్రహ్మణ సంఘం నాయకులు సురేష్, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్‌లు పాల్గొని పల్లెవోలు రమణ బ్రహ్మణులను కించపరచడాన్ని ఖండించారు.

## పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

– పాఠశాల హెచ్‌ఎం కబీర్‌సాబ్

**హొళగుంద, నవంబరు24, ప్రభాతవార్త;**



ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కర్నూలు జిల్లా జొహరాపురంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్‌లో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చలవాది భూమిక ప్రతిభ చాటినట్లు హెచ్‌ఎం కబీర్‌సాబ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ఎహచ్‌ఎం మాట్లాడుతూ అండర్–17 కేటగిరిలో రాష్ట్రానికి ప్రాతినిత్యం వహించే అద్భుతమైన అవకాశాన్ని భూమిక సొంతం చేసుకుందన్నారు. జిల్లా నుంచి ఎన్నుకోబడిన ఇద్దరిలో ఒకరు మన హొళగుంద విద్యార్థిని కావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబడే జాతీయస్థాయి పోటీల్లో మన రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించే ఈ అవకాశాన్ని చలవాది భూమిక సొంతం చేసుకుందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ద్వారకానాథ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం యూనస్‌బాషా, సీనియర్ ఉపాధ్యాయుడు శాంతమూర్తి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అపర్ణ, తేజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బసవనూరు–పొట్లపాడు గ్రామల మధ్య హంద్రీనీవాపై బ్రిడ్జి నిర్మించాలి



**పత్తికొండ, నవంబరు 24, ప్రభాతవార్త:** బసవనూరు–పొట్లపాడు గ్రామాల మధ్య హంద్రీనీవాపై బ్రిడ్జి(వంతెన)నిర్మాణం వెంటనే చేపట్టాలని బసవనూరు గ్రామ ప్రజలు ఆర్డీవో భరత్‌నాయక్ వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు దశ్శాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ బ్రిడ్జి(వంతెన) నిర్మాణం వలన ఆదోని డవిజన్, పత్తికొండ డివిజన్, ఎమ్మిగనూరు మున్సిపాల్టితో పాటు గోనెగండ్ల, దేవనకొండ మండలాలలోని వందల గ్రామాలకు కీలక రవాణా అనుసంధానం ఏర్పడుతుందని, వంతెన లేక పోవడంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రవాణ ఖర్చులు పెరగడంతో పాటు విద్యార్థులు, రోగులు, ఉద్యోగులు కూడా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆర్డీవోకు వివరించారు. కావున ప్రజా హితాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాల్సిందిగా వారు కోరారు. గ్రామస్తులు బోయ సుధాకర్, రాజు, శివప్రసాద్‌గౌడ్, సుబ్బరాయుడు, శివ, రమేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సామాజిక తనిఖీ

– ఏపీఓ రాజు నాయక్

**దేవనకొండ, నవంబరు24, ప్రభాతవార్త;** ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ కొనసాగుతుందని ఏపీఓ రాజునాయక్ సోమవారం తెలిపారు. 01–04–2024 నుంచి 31–03–2025 వరకు జరిగిన పనులకు ఈనెల 17వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సామాజిక తనిఖీ పూర్తి అయిన తర్వాత సామాజిక తనిఖీ బహిరంగ కార్యక్రమం ఉంటుందన్నారు.

## కొఠారి మిట్ట స్కూలుకు రోడ్డు వేపించండి మహాప్రభు

: విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన



**సి.బెళగల్, నవంబరు 24, ప్రభాతవార్త ;** సి. బెలగల్ మండల కేంద్రంలోని ఎమ్మిగనూరు ఎంపీపీ స్కూలుకు రోడ్డు వేయించాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం పీజిఆర్ ప్రెస్‌లో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు పిల్లలు స్కూల్కు వెళ్లేందుకు కళ్ళ ముళ్ళ పొదలు పాములు ఉన్నాయని పిల్లలకి అపాయం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నత అధికారులతో చర్చించి రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు

## విద్యార్థినీలకు రక్ష శక్తి యాప్



**గడివేముల, నవంబరు24, ప్రభాతవార్త;** మహిళలకు, యువతులకు, విద్యార్థినీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ రక్షణగా ఉంటుందని హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశలలో విద్యార్థినీలకు శక్తి యాప్ గురించి వివరించారు. 799348511, సైబర్ క్రైమ్ 1930, చౌల్డ్ వెల్ఫేర్ 1098, ఉమెన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112 తదితర నంబర్ల ఉపయోగాల గురించి వివరించారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులు పై నంబర్ల సాయం పొందవచ్చన్నారు. బాల్యవివాహాలు, చైన్‌స్నాచింగ్ వాటి గురించి సెల్ ఫోన్లలో శక్తి యాప్ ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు, చైన్‌స్నాచింగ్ జరిగితే మొబైల్ ద్వారానే ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై వివరించారు. ఎవరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లరాదన్నారు. పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి – ఏఓ




**పగిడ్యాల, నవంబరు 24, ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ మండల వ్యవసాయఅధికారి డి.మురళీధర్ అన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా పగిడ్యాల మండలం నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాలలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రైతులకు ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలను రైతులకు అర్థవంతంగా వివరించారు. అదేవిధంగా మొబైల్ ద్వారా రైతులకు యాప్ గురించి తెలియజేయడంతోపాటు వాటివలన కలుగు ప్రయోజనాలను, ముఖ్యంగా యాప్ నందు రైతులకు తాజా వ్యవసాయ సూచనలు ముందస్తు చీటడపీడల సమాచారం, వివరాలు, మార్కెట్ పట ధరలు వార్తలు ప్రకటనలు రైతలు నేరుగా యాప్ ద్వారా తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి డి. మురళీథర్ రైతులకు తెలియజేశారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతుల ఇంటికి ముఖ్యమంత్రి సందేశం..

– ప్రారంభమైన రైతన్న మీకోసం..

**పాములపాడు, నవంబరు 24, ప్రభాతవార్తః**



పాములపాడు మండలంలో మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రారంభించారు. గ్రామాల్లో ముఖ్యమంత్రి సందేశం కలిగిన పత్రాలను ఇంటింటికి తిరిగి రైతులకు అందజేశారు. రైతులకు ప్రభుత్వం నుండి అందే పథకాలను, రాయితీలను తెలియపరిచారు. వ్యవసాయ అభివృద్ధికి రానున్న కాలంలో ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను రైతులకు వివరించారు. రైతులకు అన్నివిధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియపరిచారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మదార్‌పురం స్మశానవాటిక భూమిని గ్రామకంఠం భూమిగా నమోదు చేయండి

**వెల్దుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త :**



మండలంలోని మదార్‌పురం గ్రామంలోని సర్వేనెంబర్ 714/బి/1ఏ విస్తీర్ణం 3.87సెంట్లు గల భూమిలో స్మశానవాటిక కలదని మదార్‌పురం గ్రామస్తులు అన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయానికి సోమవారం గ్రామసర్పంచ్ కె.జయలక్ష్మి, గ్రామస్తులంతా కలిసి వచ్చారు. తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వారు వినతిపత్రం ఇచ్చారు. వారు తహశీల్దార్‌తో మాట్లాడుతూ పైన తెలిపిన సర్వేనెంబర్‌లో గల భూమిని స్మశానవాటికకు వాడుకుంటున్నామన్నారు.తామంతా గ్రామస్తులం విన్నవించు విషయం ఏమనగా ఇది ఎప్పటికి గ్రామకంఠం భూమిగా లేక స్మశానవాటికగా లేక బర్రెల గ్రౌండ్‌గా ఆన్‌లైన్‌లో ఉండునట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ స్మశానవాటికలో కాప, కమ్మ, గొల్ల, బోయ, పింజరి, ముస్లిం, కోమటి,కురువ మొదలగు కులాలు వారు ఉన్నారన్నారు. వీరిలో నాందార్లు,మోటోళ్లు అని రెండు భాగాలుగా ఉన్నారని వీరంతా మరణించిన వారిని ఇదే స్మశానంలో అంత్యక్రియలు చేస్తున్నారన్నారు.తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కె.జయలక్ష్మి, గ్రామస్తులు యం.నాగరాజు, కె.రాంభూపాల్‌రెడ్డి, రామచంద్ర, రామచంద్రరావు, చంద్ర, పరమేష్, బాలాజి, మనోహర్ పాల్గొన్నారు.

# రైతన్న..మీకోసం..! మన మంచి ప్రభుత్వం



**ఆదోని రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అరెకల్ గ్రామంలో మాజీ శాసనసభ్యులు ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు మాట్లాడుతూ రైతన్న మీకోసం మంచి ప్రభుత్వం ప్రభుత్వ సేవలు ఆదోని లో రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారికి ప్రభుత్వ సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఖిరైతన్న మీకోసంఖి కార్యక్రమం నేటి నుంచి 30 తేదీ వరకు చేయాలని ఆదోని టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ కొంక మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలుతో కలిసి ఇంటింటి వెళ్లి రైతులకు వివరించడం జరిగింది.

**ఈ కార్యక్రమం ముఖ్యాంశాలు :** ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం: మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటిస్తారు. **ఇంటింటికి ప్రచారం:** వివిధ శాఖల అధికారులు,సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతులను కలుస్తారు. **పంచసూత్రాలపై అవగాహన:** రైతులకు వ్యవసాయంలో లాభసాటి విధానాలైన పంచసూత్రాలను వివరిస్తారు. కార్యక్రమం పాల్గొన్న నాయకులు జిందే శంకర్, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ, రంగస్వామి నాయుడు, రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, గిడ్డయ్య, విరుపాక్షి, శంకర్ రెడ్డి, బీమా, లక్ష్మన్న, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షాపీజు 30వతేదీలోపు చెల్లించాలి



**పగిడ్యాల, నవంబరు 24,ప్రభాతవార్త :** 2025-26 విద్యాసంవత్సరానికి 10వరతగతి విద్యార్థులు పరీక్షా ఫీజు రూ. 125లు ఈ నెల 30వతేదీలోపు చెల్లించాలనీ స్థానిక జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు తెలిపారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డిశంబరు 1వతేది నుండి 5వరకు లేటుఫీజు రూ. 50లు, 6వతేదీ నుండి 10వతేదీవరకు రూ. 200లు, 11వతేదీ నుండి 15వతేదీవరకు లేటుఫీజు రూ. 500లు చెల్లించవలసివుందన్నారు. వయసు తక్కువ 14యేళ్లు నిండని వారికి వయసు కండోనేషన్ వయసు సడలింపు కోసం రూ. 300లు అధనంగా చెల్లించాలన్నారు. 2025 మార్చినెలలో పరీక్షలు రాసి పెయిల్ అయిన అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించేఅవకాశంవుందన్నారు. మార్చి 2025 గతంలో పెయిల్ అయినా అంతకన్నా ముందు ఉత్తీర్ణులు కానీవారు ఓపన్ స్కూల్ ద్వారా 10వతరగతి పూర్తిచేసుకోవచ్చునీ హెచ్ఎం మధుసూధనరావు తెలిపారు.

## ఎం.ఏ మిగులసీట్లు భర్తికి స్పాట్ అడ్మిషన్లు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 24, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, చరిత్ర, సంస్కృతి పురావస్తుశాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణం నందు 2025-26 విద్యా సంవత్సరానికి ఎం.ఏ కోర్సులో ప్రథమ సంవత్సరంలో మిగిలిన 05 సీట్ల భర్తికి స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవని శ్రీశైలం పీఠాధిపతి యం.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్దులు ఒరిజనల్ సర్టిఫికేట్స్ తో పాటు 2 జతల జిరాక్స్ ప్రతులను తీసుకురావలని కొరారు.ఈ నెల 29తేది లోగా ప్రవేశం పొంద గలరని చెప్పారు.వివరములకు 9441370561 పీఠాధిపతి వారిని సంప్రదించాలని అన్నారు.

## నేడు పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ సహాయకుల సమావేశం



**పగిడ్యాల, నవంబరు 24, ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ సహాయకులకు పి-4 సర్వేకి సంబంధించి సమావేశం వుందనీ మండల అభివృద్ధి అధికారిణి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. సోమవారం సాయంత్రం ఎంపిడిఓ మాట్లాడుతూ సమావేశానికి ఉదయం 10.30గంటలకు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహయకులు తప్పనిసరిగా హాజరుకావాలనీ మండల అభివృద్ధి అధికారిణి సుమిత్రమ్మ తెలిపారు.

## పత్తి క్వింటల్ రూ.12 వేలు మద్దతు ధర కల్పించాలి..



**కోసిగి, నవంబరు 24, ప్రభాతవార్త :** రైతులు పండించిన పత్తి పంటలకు సంబందించి క్వింటాల్ రూ.12వేలు మద్దతు ధరను కల్పించాలని ప్రభుత్వం పత్తి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఏపి రైతు సంఘం తాలుకా అధ్యక్షులు ఎం.గోపాల్ ఆధ్వర్యంలో స్థానిక 4వ సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందించారు.. గోపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు పత్తి పంటను విస్తారంగా సాగు చేయడం జరిగిందన్నారు. ఒక ఎకరానికి కనీసం రూ.45 వేల వరకు పెట్టు బడి పెట్టారని, ముఖ్యంగా కౌలు రైతులకు మరింత నష్టం జరిగిందన్నారు. చివరకు పండించిన పంటను మార్కెట్లోకి తీసుకెళ్లితే తక్కువ ధరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తు పత్తి రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేపడితే అక్కడ కూడా పత్తిరైతును దగా చేస్తున్నారని, ఎందుకంటే పత్తిలో తేమ శాతం అధికంగా ఉందంటూ తిరిగి పంపుతుండడంతో గత్యంతరం లేక వచ్చిన ధరలకే పత్తిని విక్రయిస్తూ రోడ్లపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.. కావున డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారస్సులు అమలు చేసి రైతులను ఆదుకుని క్వింటాల్ రూ.12 వేలకు ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ముఖ్యంగా పంటలో పత్తిని తీసేందుకు ఉపాధిహామి పథకంను దీనికి అనుసందానం చేసి నష్టపోయిన రైతుకు రూ.50వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఏపిరైతు సంఘం అనుబంధ సంఘాల నాయకులు ఓంకారస్వామి, నరసింహులు, ఈరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బంకులను తొలగించాలని కోరుతూ విద్యార్థుల ధర్నా




**కోడుమూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర,బాలికల పాఠశాల ప్రహరీ గోడకు వేసిన బంకులను వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం విద్యార్థులు ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ముందుగా ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు పాఠశాలల నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయం దగ్గర ధర్నా చేశారు. ధర్నా నుద్దేశించి విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. పాఠశాల ప్రహరీగోడకు అడ్డదిడ్డంగా వేసిన బంకుల వల్ల విద్యార్థులకు తీవ్ర కలుగేస్తున్నాయి. వీటిపై ఇది వరకే పలుమారులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. దీంతో విద్యార్థి సంఘాలు కలుగజేసుకొని పోరాటం ఉధృతం చేశారు. పాఠశాల దగ్గర వేసిన బంకుల నిర్వాహకులు విద్యార్థులకు ఇబ్బందులు కలుగజేసే వ్యాపారాలు సాగిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి తెలిపారు. అంతే గాక ఈ మార్గాన నిత్యం రవాణా రాక పోకలతో ట్రాఫిక్ సమస్యలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఈ రాక పోకల వల్ల విద్యార్థులు రోడ్డును దాటాలంటే ఇబ్బందులు కలిగే అవకాశాలున్నాయి. అందుకే ఈ సమస్యలపై ఇదివరకే పాఠశాల అద్యాపక బృందం జిల్లా కలెక్టర్ దృష్టికి,పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని వాపోయ్యారు. అందుకే తాము ఈ పోరాటాన్ని ఉధృతం చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగజేస్తున్న బంకులను వెంటనే తొలగించాలని ఎంపిడివో రాముడుకు,రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. విద్యార్థుల సంఘం నాయకులు మహేంద్ర, పాండులు పాల్గొన్నారు.

## బూడిదపాడులో ప్రారంభమైన రైతన్న.. మీ కోసం



**గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతన్న.. మీకోసం కార్యక్రమాలను వ్యవసాయ అధికారులు ప్రారంభించారు. టీడీపీ శ్రేణులు కూడా పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న రైతు ప్రయోజనాలను గురించి వివరించారు. మండల టీడీపీ కన్వీనర్ సురేష్ కూడా రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతును రారాజును చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రతి ఏటా రైతులకు పంటల పెట్టు బడులు భారం కాకుండా చేసేందుకు ఏటా సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అగ్రికల్చర్ జెడిఏ వరలక్ష్మీ, ఎవో దస్తగిరి,సర్పంచ్ పార్వతమ్మ, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, రామాంజినేయులు, రాముడు, భాస్కర్, బుగ్గన్న, వీరన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీజనల్ హాస్టల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి

**ఆదోని, నవంబర్ 24, ప్రభాతవార్త :**




స్థానిక ఆదోని పట్టణంలో ఉన్నటువంటి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జ్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అఖండ మాట్లాడుతూ కళాశాలలకు,పాఠశాలలకు వేలాదిమంది విద్యార్థులు గ్రామాల నుండి పట్టణాలకు చదువుకోవడానికి వస్తున్న నేతృత్వంలో ఇప్పుడు వలసలు వెళ్లే సమయం కాబట్టి వలసలు వెళుతున్న తల్లిదండ్రులతో పాటు విద్యార్థులను కూడా వాళ్లతో పిలుచుకుపోవడం జరుగుతున్నది.దీనికి ముఖ్య కారణం ఏమిటంటే విద్యార్థులకు ఈ సమయంలో అవసరం అయ్యే సీజనల్ హాస్టల్ లేకపోవడమే ముఖ్య ఏకైక కారణం,తక్షణమే విద్యార్థులకు అవసరమయ్యే సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థులు వలసలు వెళ్లకుండా వాళ్లను అరికట్టే బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నది. ఎందుకంటే రెవిన్యూ డివిజన్ అయినా కూడా ప్రభుత్వ హాస్టల్ ఉన్నప్పటికీ అరకొర వసతులతో విద్యను అభ్యసిస్తున్నారు. తక్షణమే హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెష్, కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు సొంత భవనాలు కేటాయించి రెగ్యులర్ వార్డన్ లను నియమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా కోరుతున్నాము. విద్యార్థులకు న్యాయమైన సమస్యలను పరిష్కరించలేని ఎడల ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాము. డివిజన్ నాయకులు రసూల్,మహాదేవ, వీరేష్, వంశీ, నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా యల్లప్ప



**హాలహర్వి, నవంబరు 24, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా గూళ్యం యల్లప్పను పార్టీ అధిష్టానం నియమించింది. యల్లప్పను వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించడంతో మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. యల్లప్ప మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనను వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు బజారప్ప, వీరేషప్ప, దిబ్బలింగ, బసవరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు - చట్టాలపై అవగాహన



**పాములపాడు, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, చట్టాలపై ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి పాములపాడు బస్టాండ్ కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలు వీధనపడుతున్నాయని మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరలించాలని, వాహనదారులు రహదారి సూత్రాలు పాటించాలన్నారు. గ్రామాల్లో పొలాల గట్ల వద్ద చిన్న చిన్న విషయాలకు గొడవలు పడరాదని స్నేహభావంగా మెలగాలన్నారు. గ్రామాల్లో దొంగతనాలు తదితర వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్త వ్యక్తులను నమ్మరాదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## ఎన్‌సిసి డే ముగింపు వారోత్సవాలు




**కర్నూలు విద్య, నవంబరు 24, ప్రభాతవార్త:** ఎన్‌సిసి డే ముగింపు వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, 28 ఆంధ్రబటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి, ఎన్‌సిసి అఫీసర్ లెఫ్టినెంట్ డా.ఆర్‌కె నాయక్ నేతృత్వంలో డిగ్రీ కళాశాల నుండి ఎన్‌సిసి అఫీస్ మీదుగా గాయత్రీ ఎస్టేట్ సి క్యాంపు వరకు 5 కిలోమీటర్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పిఐ స్టాఫ్, ఎన్‌సిసి కాడెట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల శారీరక మానసిక ధృడత్వాన్ని సాధించవచ్చున్నారు. వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, ఎ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కో ఆర్డినేటర్ ఫక్రున్నీసా బేగం, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, అధ్యాపకులు అదినారాయణరెడ్డి, నాగన్న, సోమశేఖర్, జి శ్రీనివాస్, మసూద్ వలి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడికి సిఐటియు నివాళి



**డోన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** పట్టణంలోనీ కొండపేట చాకిరేవు మిట్ట ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎస్.హసన్ (48) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆయన మృతికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య, డోన్ పట్టణ కార్యదర్శి టి.శివరాం, బేతంచెర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్.కె.భాష, ఉపాధ్యక్షులు మాసూం వలి, సహాయ కార్యదర్శి సమోసా వలి, కమిటీ సభ్యులు రజాకు, ఖాదరు, డోన్ నాయకులు ఫక్రుద్దీన్, మా భాష, లక్ష్మణ్,అప్సర్ భాష, సూరి తదితరులు చాకిరేవు మిట్టలోని మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య హసినాబి ఉన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే.బాషా మాట్లాడుతూ హసన్ స్వగ్రామం డోన్ పట్టణం అయినా వృత్తి పరంగా గత 20 సంవత్సరాలకు పైగా బేతంచెర్ల లో పనిచేస్తున్నాడని యూనియన్ కార్యకలాపాలలో కూడా చురుగ్గా ఉండేవాడని ఆయన అకాల మరణం బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని వారు అన్నారు.

## రైతన్నా..మీ కోసంపై రైతులకు అవగాహన..


**దుద్ది(కోసిగి), నవంబరు 24, ప్రభాతవార్త :**



రైతన్నా మీ కోసం అనే కార్యక్రమాన్ని సోమవారం మండల పరిధిలోని దుద్ది గ్రామంలో అధికారులు, నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. ఇందుకు సంబందించి దుద్ది రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి వరప్రసాద్, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలటీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సొసైటి అధ్యక్షులు నాడుగేని అయ్యన్నలనేతృత్వంలో రైతన్నా మీకోసంను లాంఛనంగా ప్రారంబించారు. వ్యవసాయాధికారి వరప్రసాద్, పశు సంవర్ధకశాఖ ఏడి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ రైతులు పంటలు పండించే సమయంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలనుపండించేందుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు వారం రోజుల పాటు ఆయా గ్రామాల పరిధిల్లో వ్యవసాయ, వాటి అనుబంధ శాఖ సిబ్బంది ప్రతి రైతు వద్దకు వచ్చి వ్యవసాయం గురించి అవగాహన కల్పించాల్సిన ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. రైతన్నా మీ కోసం అనే యాప్‌లను ఓపెన్ చేసి రైతులకు వాటిని ఎలా ఉపయోగించాలో తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమానికి సంబందించి కరపత్రాలను అందించారు. టీడీపీ నాయకులు వక్రాణి వెంకటేష్, మాజీ జెడ్‌పిటీసి తోవి రామకృష్ణ, జ్ఞానేష్, వీరేష్, రైతులు, వ్యవసాయ శాఖ అనుబంధ సిబ్బంది, పాల్గొన్నారు..

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

**మంత్రాలయం, నవంబరు24, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని మాధవరంతండా గ్రామానికి చెందిన బి.రమేష్ అనే వ్యక్తి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. ఇందులో భాగంగా ఎంప్లాయిస్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం రమేష్‌ను ఘనంగా సన్మానం చేశారు. శాలువా, పూలమాలతో సత్కరించారు. ఎం.తండా గ్రామంలో వైద్య, విద్య, వైద్యం, క్రీడల అభివృద్ధికి రమేష్ పాటుపడినట్లు వారు తెలిపారు. గ్రామంలోని పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంలో సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో భగవంతుడు రమేష్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేంద్రనాయక్, రాజునాయక్, చందు, గోపాల్ పాల్గొన్నారు.

## శ్యామలమ్మ మృతి మందిరంలో.. తీరని లోటు..!



**చిప్పగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త :** చిప్పగిరి సీయోను ప్రార్ధన మందిర మాజీ సేవకురాలు శ్యామలమ్మ మృతి చిప్పగిరి క్రైస్తవులకు తీరని లోటు అని, ప్రార్ధన మందిర సంఘ పెద్దలు పేర్కొంటున్నారు. సోమవారం కొందరు సంఘ పెద్దలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గత 25 సంవత్సరాల నుండి చిప్పగిరి సీయోను ప్రార్ధన మందిరం సేవకురాలుగా సేవలందించిన శ్యామలమ్మ ఇటీవల క్రీస్తు సేవకే జీవితం అంకితం చేసి నిద్రించిందన్నారు. దీంతో అనంతపురం జిల్లా గుంతకల్లు, కర్నూలు జిల్లా, కర్ణాటక ప్రాంతంలో స్త్రీల మధ్యలోనూ, బహిరంగ సభల్లోనూ, ఏసుక్రీస్తు బోధన గూర్చి బోధించి ఎంతోమంది క్రైస్తవులను వారి వారి జీవితాలను మార్చిన ఘనత పాస్టర్ శ్యామలమ్మకు దక్కిందని కొనియాడారు. ఎంతోమంది నీ సేవలో నడిపించి, క్రీస్తు కోసం జీవించేవారిగా వారి వారి కుటుంబాల్లో క్రియాశీలక ప్రార్థనలు, గొప్ప గొప్ప స్వస్థత ప్రార్థనలు, మంచి వరం కలిగి భవిష్యత్తును ప్రార్థనలో ఉండే చెప్పగలిగిన శక్తి పాస్టర్ శ్యామలమ్మకు ఉండేదని కొనియాడారు. నేడు కుటుంబ సభ్యులతో బంధువులతో విశ్వాసులతో జ్ఞాపకార్థ కూడిక ఆదరణ కూడికను జరుపుకొనుచుండగా ఒకరు హాజరై జయప్రదం చేయాలన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



**ఆదోనిటౌన్, నవంబరు24, ప్రభాతవార్త;** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రముఖ నేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా అరెస్టు చేసిన అందరినీ వెంటనే కోర్టులో హాజరు పరచాలని వాపమక్ష పార్టీల ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షత వహించగా సీపీఐ టౌన్ కార్యదర్శి వీరేష్, సీపీఎం నాయకులు పి.ఎస్.గోపాల్, పీఓడబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌ను తక్షణలే నిలిపివేయాలన్నారు. అడవులను, అటవీ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ఆపరేషన్ కగార్‌ని నిలిపివేసి అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలన్నారు. హిడ్మా సహా ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 13 మంది మావోయిస్టులు మరణించారన్నారు. మావోయిస్టులను ముందుగానే నిర్బంధించి ఆ తర్వాత పోలీసులు కాల్చి చంపారని ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. వెంటనే దీనిపై విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సుగుణమ్మ, ఐఎఫ్‌టీయూ నాయుకలు సౌరప్ప, మల్లికార్జున, ఈరన్న, విద్యార్థి సంఘం నాయకులు మహేంద్ర, అఖండ, మహేంద్రబాబు, రసూల్, మహాదేవ, వీరేష్, వంశీ, రమేష్, వెంకటేష్, తిరుమలేష్, నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రారంభం



**గడివేముల, నవంబరు24, ప్రభాతవార్త;** మండలంలో ఈనెల 24వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రతి గ్రామంలో వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, ఉద్యానవనశాఖ, పశు సంవర్ధకశాఖ, అనుబంధ శాఖల ద్వారా నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ సోమవారం తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ అధితకరులు ప్రతి రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలను అనగా నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు, వయవసాయ సాంకేతికత ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు గురించి ఈ కార్యక్రమంలో రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. రానున్న రబీ సీజన్, 2026 ఖరీఫ్ సీజన్‌ల వ్యవసాయ కార్యాచరణ, ప్రణాళిక తయారీకి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు విలువైన సమాచారం ఇవ్వాలన్నారు. తహసీల్దార్ వెంకటరమణ, ఏఓ పవన్‌కుమార్, ఏఈఓ, వీఆర్వో, వీపీఏ విజయ్, తలారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి

**సి.బెళగల్, నవంబర్ 24, ప్రభాతవార్త :**

సి.బెళగల్ మండల కేంద్రంలోని పోల్కల్ గ్రామంలో సొసైటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈరోజు ముగిసిందని ఎన్నికల అధికారి టి నాగ రమణయ్య తెలిపారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలకల్ సొసైటీ ఎన్నికల అభ్యర్థులు 667 మంది ఉండగా కేవలం ఏడు మంది మాత్రమే నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు ఈయన వెంట అసిస్టెంట్ ఎన్నికల అధికారి జయకర్ ఎం శ్రీనివాసులు సొసైటీ సి ఓ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు తదుపరి ప్రక్రియ 5 12 2025న జరుగుతుందన్నారు.

## చిన్న తుంబలంలో రైతన్న మీకోసం కార్యక్రమం

**పెద్దకడబూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :**



టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప గ్రామ టిడిపి అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు గత రెండేళ్ల కాలంలో రైతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను రైతులకు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడతల్లో 7000 వేలు చొప్పున వారి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. ఆర్.బి.కే,సొసైటీల ద్వారా రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు మరి ముఖ్యంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తూ రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు రైతులకు ఏ సమస్య వచ్చినా వ్యవసాయ అధికారులు వ్యవసాయ సిబ్బంది సూచనలు సలహాలు తీసుకోవాలని వారు కోరారు.వ్యవసాయ సిబ్బంది హరితేజ స్థానిక టిడిపి నాయకులు మదిరి చంద్ర నాగరాజు హనుమంతు సుకుర్ నాగప్ప వడ్డే బీముడు పాల్గొన్నారు.

## రైతుల కోసమే... రైతన్న మీకోసం కార్యక్రమం



**దేవనకొండ, నవంబరు24, ప్రభాతవార్త;** రైతన్నల సంక్షేమం కోసమే ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టిందని మండల వ్యవసాయ అధికారిణణ(ఏఓ) ఉషారాణి అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని మాచాపురం ఈదుల దేవరబండ గ్రామాల్లో ఏఓ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రైతన్నల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, పంట నష్టపరిహారం తదితర సమస్యలు ఉంటే రైతులు తమదృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతన్నల ఇంటింటి కార్యక్రమం డిసెంబర్ 3వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఎంపీఈఓ వినయ్, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించిన బీసీవై పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి ఎల్లార్తి అర్జున్**



**హొళగుంద, నవంబరు24, ప్రభాతవార్త;** ఆలూరు నుంచి ఎల్లార్తి గ్రామానికి వెళ్లే రోడ్డుతో పాటు ఆలూరు నియోజకవర్గంలోని చాలా రహదారులు అధ్వానంగా మారాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టేలా రచర్యలు తీసుకోవాలని బీసీవై పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి ఎల్లార్తి అర్జున్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిని పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈకి ఆదేశాలు జారీ చేశారు. అర్ధాంతరంగా రోడ్లను నిలిపివేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, నూతన రోడ్లను ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందన్నారు. హొళగుంద మండలంలో ప్రసిద్ధ దర్గా అయిన ఎల్లార్తి షాషావలి-షేక్షావలి దర్గా ఉందని, భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని కలెక్టర్‌కు ఆయన తెలియజేశారు. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఎల్లార్తి గ్రామ మాజీ సర్పంచ్ సునీత, ఆమె భర్త బోయ తిమ్మప్ప పాల్గొన్నారు.

## వెల్దుర్తిని బ్రహ్మగుండేశ్వరంగా పేరు మార్చండి



**వెల్దుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా,వెల్దుర్తి మండలాన్ని,గ్రామాన్ని శ్రీబ్రహ్మ గుండేశ్వరంగా పేరు మార్చాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త వి.యం.హరిసింహానాయుడు కోరారు.కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో శివభక్తులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.సిరి(ఐఏఎస్)కి సోమవారం వినతిపత్రం సమర్పించామన్నారు. హరిసింహానాయుడు మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత గొప్ప మహాపుణ్యక్షేత్రాల్లో శ్రీ బ్రహ్మగుండేశ్వరక్షేత్రం ఒకటని బ్రహ్మ పేరుమీద ఉండడం అనేది మనదేశంలోని నాలుగవ క్షేత్రమన్నారు.ఆ క్షేత్రం పేరు మీదనే వెల్దుర్తి మండలం,వెల్దుర్తి గ్రామం పేరును కొనసాగించడం మంచిదని మధుర, కాశీ, అరుణాచలం, తిరుపతి,శ్రీ రంగం అమరావతి లా బ్రశీ బ్రహ్మగుండేశ్వర పేరు మీద కొనసాగితే గ్రామం, మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. పవిత్రమైన పేరు ఉచ్చరించడం ద్వార ఎంతో మేలు జరుగుతుందన్నారు. దేశంలోని పలు నగరాలు, పట్టణాలు, గ్రామాలు స్థానిక క్షేత్రాల పేరు మీదనే కొనసాగుతూ చాలా అభివృద్ధి చెందాయన్నారు. పీఠాధిపతులు యల్లప్పస్వామి,శివభక్తులు పాల్గొన్నారు.

## మీ కోసం రైతన్న వారోత్సవాలు



**మహానంది, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ కోసం రైతన్న వారోత్సవాలు మహానంది మండలంలో మండల వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. మండలంలోని మసీదుపురం, సీతారామపురం తదితర గ్రామాల్లో ప్రతిరైతు కుటుంబం ఇంటికి తిరిగి ప్రతి రైతుకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను వివరించారు. అన్నదాత సుఖీభవ/ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రెండవ విడత రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం వాట రూ.2 వేలు రైతుల ఖాతాల్లో ఈనెల 21న జమచేయడం జరిగిందని రైతులకు తెలిపారు. ప్రతి రైతు ఇంటికి ముఖ్యమంంత్రి చంద్రబాబు నాయుడు సందేశంతో కూడిన ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలు పంపిణి చేశారు. రైతుల నుంచి సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిక రూపంలో డిసెంబరు 3న అందజేవస్తామన్నారు. గ్రామస్థాయి సిబ్బందితో పాటు మసీదుపురం గ్రామానికి చెందిన టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జీ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, గ్రామ వ్యవసాయశాఖ అధికారి భారతి, ఇతర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రీఓపెన్ దరఖాస్తులను నాణ్యతతో క్లియర్ చేయండి

**: పిజిఆర్ఎస్‌లో స్వీకరించిన 220 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్**

**నంద్యాల, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీఓపెన్ అయిన 479 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఎంతో దూరం నుండి అర్జీదారులు మన దగ్గరికి వస్తారని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ లు స్పష్టంగా, నాణ్యంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. బియాండ్ ఎసిఏ లో వున్న 5 దరఖాస్తులు, ఇంకా చూసుకోని దరఖాస్తులు 63 ఉన్నాయని... ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే విఐపి గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలానికి చెందిన కే. రమేష్ తనకు ప్రస్తుతం రూ. 6,000 పెన్షన్ వస్తోంది. నేను పూర్తిగా వికలాంగుడిని, మంచానికే పరిమితమై ఉన్నాను. కాబట్టి నాకు అందుతున్న పెన్షన్‌ను రూ. 15,000కు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, కలచర్ల గ్రామానికి చెందిన యు.



చిరంజీవి తనకున్న పొలం సర్వే నెంబర్ 55/2లోని నా 1.60 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. కాబట్టి సంబంధిత భూభాగాన్ని సర్వే చేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు

**: కార్యక్రమానికి 82 ఫిర్యాదులు...**

**నంద్యాల నవంబర్24 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రొఫైల్ నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ గారు ఫిర్యాదిదారుల నుంచి 82 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని....

1. ఇంటి స్థలం ఇప్పిస్తానని ఆరు లక్షలకు గాను నాలుగు లక్షలు తీసుకొని ఇంతవరకు ఇంటి స్థలం ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా



నరసింహులు మోసం చేసినాడని నాకు న్యాయం చేయండని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన భువనేశ్వరి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2. తప్పుడు దస్తావేజులు సృష్టించి తనది కానీ స్థలాన్ని తనదేనని నమ్మించి పది లక్షల రూపాయలు బెస్త. నాగరాజు తీసుకొని మోసం చేసినాడు నాకు న్యాయం చేయండని యాళ్ళూరు గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3. యర్రగుంట్ల గ్రామం నందు అంగన్వాడి ఆయా గా ఉద్యోగం ఇప్పిస్తానని కాలూరి ఇమ్మానియేల్ నా వద్ద నుండి 2,50,000/ రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినాడని నాకు న్యాయం చేయండి నంద్యాల పట్టణానికి చెందిన డి.కాశమ్మ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 4. ప్రతి నెల డబ్బులు ఇస్తానని ఖాజా హుస్సేన్ నా ట్రాక్టర్ తీసుకొని పోయి డబ్బులు ఇవ్వకుండా ట్రాక్టర్ తెచ్చి ఇవ్వకుండా నన్ను మోసం చేసినాడని నేను ఇంటి దగ్గరకు వెళ్లి అడిగితే బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని వెలుగోడు గ్రామానికి చెందిన ముర్తుజావలి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

## హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించండి

**–జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజల్లో హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందితేనే జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చడం సాధ్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ ఐ వి/ ఎయిడ్స్ చట్టం–2017 మరియు తల్లి–బిడ్డ రక్షణపై అవగాహన కల్పించే గోడ పత్రికను జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్‌లు అవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో హెచ్‌ఐవి మరియు ఎయిడ్స్ పై సరైన అవగాహన పెంపొందించాలని వైద్యాధికారులను అదేశించారు. జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పెద్ద ఎత్తున కృషిచేయాలన్నారు. ఈచట్టం గురించి ప్రతిఒక్కరికి అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆమె సూచించారు. గోడపత్రికలను జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాసుపత్రులకు పంపిణి చేయాలని తెలిపారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితులపై వివక్ష లేకుండా సమాజంలో సానుకూల ధృక్పదం పెంపొందించడం, అలాగే తల్లిలో నుండి శిశువుకు హెచ్‌ఐవి సంక్రమణను నివారించేందుకు ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈప్రచార పత్రిక ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి




**నంద్యాల, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వచ్చిన వినతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. మంత్రి వినతి పత్రాలను ఆయా శాఖల అధికారులకు జారీ చేశారు. నంద్యాల నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సేవలు అంధించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## విచారించి న్యాయం చేస్తాం

**: పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 95 ఫిర్యాదులు**



**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 95 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను పరిశీలించిన ఎస్పీ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు. ఫిర్యాదులన్నింటిని పోలీసు శాఖ ప్రాధాన్యతగా తీసుకుని చట్టపరమైన దర్యాప్తు చేపట్టి న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ఉద్యాన పంటలతో రైతన్నకు ఉజ్వల భవిషత్తు

**నందికొట్కూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం మరియు ఉద్యాన పంటలను సాగు చేస్తే రైతన్నకు ఉజ్వల భవిషత్తు ఉంటుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 24 నుండి 30 వరకు జరిగే మీ కోసం కార్యక్రమంలో భాగంగా కోట వీధిలో అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ పథకం లబ్ధిదారులైన రైతుల ఇంటింటికి వెళ్ళి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును ఎమ్మెల్యే వారికి వివరించారు. అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులకు పంచసూత్రాల ద్వారా రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మొక్కజొన్న కొనుగోలు



కేంద్రాలపై సి.ఎం.స్పష్టమైన హామీ ఇచ్చారని, ఉల్లి రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకునేందుకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. 90శాతం సబ్సిడితో బిందు సేద్యంకు డ్రిప్ పరికరాలు అంధిస్తున్నామని, కర్నూలు జిల్లాలోనే ఉల్లి రైతులు నష్టపోయారనే ప్రచారంలో వాస్తవం లేదని కర్నూలు జిల్లాలో 60శాతం ఉల్లి రైతులు నష్టపోతే నంద్యాల జిల్లాలో 40శాతం నష్టపోయారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఉద్యానశాఖ– క్లస్టర్ డెవలప్ మెంట్, ఉల్లి, మామిడి, కోకో, ఆక్వా రైతులకు విధ్యుత్ రాయితీ వంటి పథకాలతో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, ఏడిఏ గిరీష్, ఏవో పి.షేక్షావలి, కౌన్సిలర్లు జి.బాస్కర్‌రెడ్డి, ధర్మారెడ్డి, చిన్నరాజు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు మీనాక్షిదేవి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జాకీర్‌బాష, బిజెపి నాయకులు చల్లాదామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# కార్యకర్తలకు భూమా కుటుంబం ఎల్లవేళల అండగా ఉంటుంది

**– టీడీపీ యువ నాయకులు భూమా విఖ్యాత్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, నవంబరు 24, ప్రభాతవార్తః** నేను విజయ పాల డైయిరీ చైర్మన అయినా, అవ్వకపోయినా టీడీపీ కార్యకర్తలకు భూమా కుటుంబం ఎల్లవేళల అండగా ఉంటుందని టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక తమ నివాసంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండలం మాచినేనిపల్లె గ్రామంలో జరగాల్సిన పాలడైయిరీ ఎన్నికలు టీడీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నామినేషన్ వేయకుండా అడ్డుపడ్డారని మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరం అన్నారు. ఎన్నికల జరగకుండా మేం ఎన్నికల అధికారులను కిడ్నాప్ చేశామని మాట్లాడుతున్నారని మీ వల్ల నష్టపోయిన, కుంగిపోయిన వారు ఏమి



చేయాలో అర్థం కాక వాళ్లే డ్యూటికి వెళ్లకుండా బయటకు వెళ్లి బిర్యాని తింటూ ఎంజాయి చేస్తున్న విడియోలు మీకు చూపించాలా అని ప్రశ్నించారు. విజయ డైయిరీ ఎంప్లాయిస్‌లను మీ చైర్మన్ ఎంతగా హింసిచారో వారి మాటల్లోనే మీకు వినిపించాల అన్నారు. మేం ఎక్కడా కూడ పోలీసువారిని వాడుకోలేదని వాడుకొని వుంటే ఎస్వీ జగన్‌ను హౌస్ అరెస్టుచేయించేవారం కదా అన్నారు. ఆయన గంగుల వాళ్ళ ఇంట్లోకి వెళ్లడం వల్ల వారితో పాటు అక్కడే ఉండిపోయారు. గంగుల వాళ్లు లేకుంటే ధైర్యంగా వెళ్లి నామినేషన్ వేయలేరా ఆయనను ఏవరు అడ్డుకోలేదని తెలిపారు. ఎస్వి జగన్ మొన్న చేసిన సవాల్ నేను స్వీకరిస్తున్నానని చాలెంజ్‌కు నేను రడీ అన్నారు. నిరూపిస్తే నీ ఆస్తులు రాసిస్తానన్నావ్, మీ ఆస్తుల్లో సగం ఆస్తి గవర్నమెంట్‌కు సంబంధించింది అని అందరికి తెలుసన్నారు. అయినా నీ ఆస్తి నాకు వద్దు నీ వల్ల నష్టపోయిన విజయ డైయిరీ డైరెక్టర్లు, ఎంప్లాయిస్‌కు ఇవ్వమని అన్నారు. నీవు చేసిన అవినీతి గురించి అరాతీస్తామన్నారు.

# చిరుధాన్యాలపై .. అవగాహన



**కర్నూలు, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :** అదితి చిరుధాన్యాల ఆధ్వర్యంలో కర్నూలు టిజివి కళాక్షేత్రం లో నిర్వహించిన చిరుధాన్యాల అవగాహన సభలో పద్మశ్రీ డా. ఖాదర్ వలి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. 1000 మందికి పైగా రైతులు మిల్లెట్ వినియోగదారులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన డా. ఖాదర్ వలి గారు, చిరుధాన్యాల్లో గట్ మైక్రోబ్స్‌ను పెంచే సహజ గుణాలు, అధిక ఫైబర్, అలాగే రక్తంలో ఏర్పడే క్కెనింగ్ (రక్తం ద్ద కావడం)..ను తగ్గించే లక్షణాలను వివరించారు. చిరుధాన్యాలు రోజువారీ ఆహారంలో భాగం అయితే జీవనశైలిలో గణనీయమైన మార్పు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చారిత రెడ్డి గారు హాజరై, ఆరోగ్యం కోసం చిరుధాన్యాల వినియోగం పెరగాల్సిన అవసరాన్ని చెప్పారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, టి. జి. జగదీష్ గారు, మరియు అదితి మిల్లెట్స్ వ్యవస్థాపకులు సీఏ మోహన్ కడింపల్లి, శేఖర్ పోతుల పాల్గొన్నారు. అదితి మిల్లెట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, సంస్థకు కర్నూలులోనే స్వంతంగా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఉండి, 200 మంది రైతులతో పని చేస్తూ, ప్రాసెస్ చేసి చిరుధాన్యాలను దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని అన్నారు.

# రైతులకు అండగా.. కూటమీ ప్రభుత్వం



**గోనెగండ్ల, నవంబరు, 24, ప్రభాతవార్త** రైతన్నలకు కూటమీ ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం ప్రారంభించిన రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తిప్పనూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రైతన్న కోసం వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంకు మార్గం చూపేందుకు గాను సీఎం చంద్రబాబునాయుడు సోమవారం నుంచి వచ్చే నెల 3వ తేది వరకు వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏడు రోజులు జరిగే ఈ కార్యక్రమంకు రైతు సేవా కేంద్రంను యూనిట్‌గా తీసుకొని 24 నుంచి 29వరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రత్యేక్ష పరామర్శ చేపడతారన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమీ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఎంతో పాటు పడుతుందన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులకు సకాలంలో పంటలకు నీరు అందిస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చురు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి, ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత, జీడీపీ డీఈ సుబ్బరాయుడు, ఏఈ మహమ్మద్ ఆలీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులరెడ్డి, పీఆర్ఏఈ శివశంకర్, మహేంద్ర, మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, బేతాళ బడేసాబ్, నజీర్‌సాహెబ్, నూరఅహ్మాద్, తిమ్మారెడ్డి, రాజేష్, భారతం రహంతుల్లా, కాంట్రాక్టర్ షేక్షావలి, మిన్నల్లా, అడ్వకేట్ చంద్రశేఖర్, ఫకృద్దిన్, నాగన్న, రాంపురం రఫిక్, రమేష్ నాయుడు, నాగరాజు, మునిస్వామి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు హాయంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట !

**: వైసిపి హాయంలో ఏమి చేయలేదు**

**: స్థానిక ఎన్నికల్లో సత్తా చూపిద్దాం : నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు నవంబర్ 24 ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబు హాయంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని దీంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని గత వైసిపి ప్రభుత్వ హాయంలో రైతులకు ఏమి చేయలేదని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిద్దామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ గవిగొట్టు మల్లికార్జున టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న ఏసేపు విజయ్ కుమార్ వీరేష్ గౌడులు అన్నారు సోమవారము మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఏవో సుచరిత ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందని రైతుల పండించిన పంటను సరైన ధరకు అమ్ముకొని రైతుల సంతోషంగా ఇంటికి వస్తున్నారన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారము సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందన్నారు నష్టపోయిన రైతులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకి దక్కిందన్నారు వైసిపి నాయకులు చెప్పే మాటలు ఎవరు నమ్మొద్దని మెడికల్ కాలేజీల కోసం కోటి సంతకాలు అంటూ గ్రామాల్లో తిరుగుతున్నారని వారిని ఎవరు నమ్మరు అన్నారు త్వరలో జరిగే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులంతా సమిష్టిగా కృషిచేసి అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు కైవసం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మల్లికార్జున జాలవాడి ముక్కన్న సొసైటీ డైరెక్టర్ ఎంజి నరసన్న రామాంజనేయులు నీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ అంజి హాజరత్ వలి గౌస్ మొద్దీన్ కాళ్ళ హుస్సేని నౌలేకల్ రాజు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇంప్రాపర్ రెడ్రెసల్ పూర్తిగా తగ్గించాలి

**: పీజీఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఆకస్మిక తనిఖీ**



**కర్నూలు, నవంబర్ 24, ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఇంప్రాపర్ రెడ్రెసల్ (సరైన విధంగా పరిష్కరించకపోవడం) సమస్యను పూర్తిగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను అకస్మాత్తుగా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రీ ఆడిట్ మరియు ఆడిట్ టీంలతో సమావేశం నిర్వహించి అర్జీల పరిశీలన, పరిష్కారం విషయాల్లో పలు సూచనలు చేశారు. అర్జీదారుతో పాటు గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్‌తో నేరుగా మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆడిట్ టీమ్స్ పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అదనంగా, అర్జీదారులతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని కూడా స్పష్టం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఆర్వో వెంకట నారాయణమ్మ, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దీప్తి, నేషనల్ హైవేస్ ఎస్డీసీ సునీత పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

**కర్నూలు విద్య, నవంబరు 24, ప్రభాతవార్తః** జిల్లాలో వి లర్నింగ్ డిజిటల్ స్టుడియోలో పదవతరగతి ఉత్తీర్ణత శాతం పెంచుటకు తీసుకునే చర్యల్లో భాగంగా డివిజన్‌స్థాయి శిక్షణ కార్యక్రమానికి టెన్తుక్లాస్ సబ్జెక్టు బోధిస్తున్నటువంటి సబ్జెక్టు నిపుణులతో కో ఆర్డినేట్ మీటింగ్‌లో 84 మంది సబ్జెక్టు నిపుణులు హాజరయి శిక్షణ విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామూల్‌పాల్ మాట్లాడుతూ పరాక్ సర్వేలో కానీ, పదవతరగతి ఉత్తీర్ణతలో కానీ కర్నూలు చివరి స్థానంలో ఉండటానికి టీచర్ల కొరత చాల ఉండేదని ఈ విద్యాసంవత్సరంలో మెగా డీఎస్సీ ద్వారా ప్రమోషన్స్ ద్వారా చాల వరకు ఉపాధ్యాయుల కొరత తీరిందని పశ్చిమతీర ప్రాంతాల్లో విద్యార్థులు వలసలు వెళ్ళే పరిస్థితులు ఉన్నాయని వీటన్నింటిని అదిగమించి కమిషన్ ఇచ్చిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేసి విద్యార్థుల ఉత్తీర్ణతస్థాయి పెంచడానికి ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులను విద్యార్థులను సంసిద్ధం చేయాలని సబ్జెక్టు నిపుణుల కార్మోణుకులను చేయడమైంది. ఈకార్యక్రమంలో గోవింద్ నాయక్, డిసిఈబి సెక్రెటరీ బి నాగరాజు, టి మధుసూధన్‌శర్మ తదితరులు సమన్వయం చేయడమైంది



# జే.బి. గ్రూప్ సంస్థను ప్రారంభించిన కాటసాని

**కర్నూలు అర్బన్ నవంబర్ 24 ప్రభాతవార్త :** జెబి గ్రూప్స్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి.. కల్లూరు అర్బన్ 33 వ వార్డు చౌడేశ్వరి కాంప్లెక్స్ నందు జే.బీ. గ్రూప్స్ అనే సంస్థ ను స్థాపించి ప్రజలకు అవసరమైన వ్యాపార లావా దేవీలను సులభతరం చేసే విధంగా జె.బి. సంస్థను ఏర్పాటు చేశారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలవాలని జే.బీ. గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్, పూజారి మధు, వీరేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో 32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు ,28వ వార్డు కార్పొరేటర్ నారాయణ రెడ్డి, మిడుతూరు శ్రీనివాస్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

